రాష్ట్రాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: రాష్ట్రాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్టు సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు తెలిపారు. మంగళవారం పెదగంట్యాడ పోతిన సన్యాసిరావు భవన్‌లో జరిగిన సీపీఐ గాజువాక నియోజక వర్గం సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. 17వ తేదీ ఉదయం 9 గంటలకు కూర్మన్నపాలెం కూడలి ఉక్కు దీక్షా శిబిరం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ బస్సు యాత్రను సీపీఐ జాతీయ కార్యదర్శి, ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్జిత్ కౌర్ ప్రారంభిస్తారని అన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను నిరసిస్తూ 900 రోజులుగా ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ దీక్షలు చేపట్టినప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో చలనం లేదన్నారు. అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ఉన్న టీడీపీ, దాని మిత్ర పక్షంగా ఉన్న జనసేన కూడా ఉక్కు పరిరక్షణపై ఎలాంటి ప్రకటన చేయక పోవడంపై పలు అనుమానాలు కలుగుతున్నాయనాన్నరు. ఇక్కడ ఉక్కుకు మద్దతు ఇస్తూ కేంద్రం వద్ద నోరు విప్పక పోవడం దారుణమన్నారు.

ఎం.ఎస్.అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గాజువాక నియోజక వర్గం సీపీఐ కార్యదర్శి కసిరెడ్డి సత్య నారాయణ, నాయకులు జె.రామకృష్ణ, జి.ఆనంద్, పల్లేటి పోలయ్య, కె.అచ్యుత్‌రావు, అప్పారి విష్ణుమూర్తి, కె.పోతన్న, పి.దుర్గారావు, మహిళా నాయకురాలు కె.వనజాక్షి, పిల్లా సూర్య పద్మ పాల్గొన్నారు.

అందరి చూపు అరుణ కుమారి వైపే...

నియోజకవర్గంలో బలంగా వినిపిస్తున్న ఊహాగానాలు

విశాలాంధ్ర - అరకులోయ: అరకులోయ నియోజక వర్గంలో అందరి చూపు కార్తీకో అరుణ కుమారి వైపే ఉంది. అరకు నియోజకవర్గంలో వైసీపీకి గడ్డుకాలం ఉన్నప్పుడు పార్టీకి జీవం పోసిన వైసీపీ మాజీ సమన్వయకర్త అరకులోయ మాజీ ఎంపీపీ కార్తీకో అరుణ కుమారి, తన భర్త శెట్టి అప్పాలు 2024 సార్వత్రిక ఎన్నికల్లో అరకు నుండి పోటీ చేయడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగానే ఇటీవల కాలం వైసీపీ పెద్దలతో కలిసి విన్నవిస్తున్నట్లు ఇక్కడ ప్రచారం జోరుగా సాగుతుంది. వైసీపీ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి తీవ్రంగా కృషి చేశారు. గత కొద్ది రోజులుగా మౌనంగా ఉన్న అరుణకుమారి దంపతులు పార్టీకి చేసిన సేవలు ఇప్పుడు పార్టీ అధిష్టానం గుర్తించి టికెట్ ఇస్తే తాము పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పెదవి విప్పుతున్నారు. 2010 వైయస్ జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినప్పటి నుండి వైయస్ జగన్‌కు మద్దతుగా నిలిచారు. అలాగే 2011లో వైయస్ జగన్ ఓదార్పు యాత్రలో శెట్టి అప్పాలు దంపతులు చురుకైన పాత్ర పోషించి ఆయా ప్రాంతంలో జగన్ వెంట నడిచారు. అలాగే జగన్ అరెస్టై జైలుకు వెళ్ళినప్పుడు కూడా నిరసనలు, ధర్నాలు చేయడంలో ప్రధాన పాత్ర పోషించారు. 2011 మార్చి 12న వైసీపీ పార్టీ ఆవిర్భావం నుండి కూడా మారుమూల ప్రాంతాల్లో సైతం భార్యాభర్తలిద్దరూ విస్తృతంగా తిరిగి వైసిపి జెండా ఆవిష్కరణలు చేస్తూ, వేలాది మందికి పార్టీ కండువాలు కప్పి వారిని ఆహ్వానించి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. అలాగే 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అధిష్టానం అప్పట్లో దివంగత అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావుకు టికెట్ ఇవ్వడంతో ఆయన గెలుపునకి శక్తి వంచన లేకుండా అప్పాలు దంపతులు కృషి చేశారు.

2014 జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో మాడగడ సెగ్మెంట్ నుంచి ఎంపీటీసీగా అఖండ విజయం సాధించిన కార్తీకో అరుణ కుమారి అరకులోయ ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికై అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందారు. 2014 ఎన్నికల్లో వైసీపీ పార్టీ అధికారంలో రాకపోవడంతో ఆ పార్టీ నుంచి గెలుపొందిన కిడారి సర్వేశ్వరరావు 2017లో టీడీపీ పార్టీకి ఫిరాయించారు. దీంతో వైసిపి పార్టీకి గడ్డుకాలం ఏర్పడింది. అయినా కార్తికో అరుణకుమారి పట్టు వీడని విక్రమార్కుడిలా పార్టీని అంటిపెట్టుకొని ఉండి జీవం పోసి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. దీంతో పార్టీ వారి సేవలను గుర్తించి అరకు అసెంబ్లీ నియోజకవర్గం నియమించింది. పార్టీకి లీనమై అరకు నియోజకవర్గం సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల్లో మమేకమై పనిచేస్తున్న తరుణంలో ఎవరు ఊహించని విధంగా పరిమాణం చోటు చేసుకుంది.

బ్యాంకు ఉద్యోగిగా పని చేస్తూ రాజీనామా చేసి అప్పుడే కొత్తగా పార్టీకి వచ్చిన శెట్టి ఫాల్గుణకు సమన్వయకర్తగా నియమించడంతో నిరాశకు గురై పార్టీని వీడి కొంతకాలం దూరం అయ్యారు. వైయస్ జగన్ అంటే ప్రాణం పెట్టే శెట్టి అప్పాలు దంపతులు పార్టీని వీడి ఉండలేక మళ్ళీ వైసీపీ పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి సమక్షంలో రీ ఎంట్రీ ఇచ్చారు. ఇప్పుడు అరుణకుమారి, భర్త శెట్టి అప్పాలుకు గాని పార్టీ టిక్కెట్ ఇస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

రూ.134.58 కోట్లతో జీవీఎంసీ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ జిల్లాలో పలు జీవీఎంసీ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. మంగళవారం విశాఖ చేరుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పోర్ట్ హాస్పిటల్, కైలాసపురం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాలలో సుమారు రూ.134.58 కోట్లతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అమృత్ పథకంలో భాగంగా 32 పనులకు గాను రూ.107.42 కోట్లు, స్మార్ట్ సిటీ పథకంలో 07 పనులకు రూ.16.10 కోట్లు, 15 వ ఆర్థిక సంఘం నిధులతో 8 పనులకు 11.06 కోట్లు మొత్తం 47 పనులకు రూ.134.58 కోట్లు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బూడి ముత్యాల నాయుడు, విడదల రజిని, ఆదిమూలపు సురేష్, గుడివాడ అమర్నాథ్, టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, నగర మేయర్ హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

సీజీహెచ్‌ఎస్‌ని కూల్చడం దుర్మార్గం

సీపీఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు

విశాలాంధ్ర - విశాఖ: ఇఎస్‌టి ఆసుపత్రి సమీపంలో ఉన్న సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ సెంటర్ (సీజీహెచ్‌ఎస్)ను కూల్చడం అన్యాయమని, ఫలితంగా లక్షా 25 వేల మంది కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు రోడ్డున పడ్డారని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు విమర్శించారు. సీజీహెచ్ఎస్‌ను జీవీఎంసీ అధికారులు కూల్చివేయడాన్ని నిరసిస్తూ సీపీఐ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో బాధితులతో మంగళవారం సాయంత్రం ఆందోళన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా ఈ పరిస్థితి నెలకొందని, ప్రభుత్వ స్థలంలో నడుస్తున్న సీజీహెచ్ఎస్ ను రోడ్డు విస్తరణ పనుల నెపంతో కూలదోయటం దారుణమని అన్నారు. అభివృద్ధి జపం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. లక్షల రూపాయలు విలువైన మందులు ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి పర్యటన ఉంటే గతంలో చెట్లను కూల్చేవారని నేడు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆరోగ్య కేంద్రాలను సైతం కూల్చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నోటీసుకు స్పందించడం లేదంటూ జీవీఎంసీ అధికారులు సాకులు చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఉత్తరాంధ్ర మొత్తానికి విశాఖలో రెండు కేంద్రాలు మాత్రమే ఉన్నాయని, హైదరాబాద్ లో పది కేంద్రాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో కేవలం నాలుగు కేంద్రాలు మాత్రమే ఉన్నాయని, వాటిలోనూ ఒకటి కూలగొట్టడం దుర్మారమని అన్నారు ఇప్పటికైనా ఇలాంటి దుర్మార్గపు పనులకు స్వస్తి పలకాలన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు టి సత్య నారాయణ, ఎస్ఎం మౌలాలి, ఉప్పల అప్పల రాజు, ఎ.ఆదినారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే రెహమాన్, సి ఎన్ క్షేత్రపాల్ జి రాంబాబు, జి కాసులరెడ్డి, ఎం మన్మధరావు, వై రాంబాబు, యు నాగరాజు, జి అత్యుతరావు, ఎన్ నాగభూషణం, సీహెచ్ కాసుబాబు, ఎన్ అప్పన్న, ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గొన్నాలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - పరవాడ: జీవీఎంసీ 85వ వార్డు గొన్న వానిపాలెం గొన్న కళాశాలలో 2023 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఆహ్లాదంగా జరిగింది. విద్యార్థులంతా ఒక చోట చేరి గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలు వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. గొన్న కళాశాల సెక్రటరీ గొన్న హెమ్ చంద్ నాయుడు మాట్లాడుతూ గొన్న కళాశాల విద్యార్థులను ఉన్నత స్థాయిలో చూడటం చాలా గర్వంగా ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ పి.ఎస్.ఎన్ మూర్తి, వివిధ విభాగాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్‌కు సీఎం ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం కొవ్వాడ పంచాయతీ సచివాలయ పరిధిలో వాలంటీర్‌గా పనిచేస్తున్న అంకబత్తుల తులసి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో ఎంఎల్‌ఓ కృష్ణ స్థానిక ఎంపీపీ కే.రాంబాబు వద్దకు తీసుకువెళ్లి పరిస్థితి వివరించారు. ఎంపీపీ రాంబాబు ఇచ్చిన సలహా మేరకు మంగళవారం విశాఖ నగరానికి విచ్చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డిని కలవగా సీఎం సానుకూలంగా స్పందించారు. తక్షణ సాయంగా లక్ష రూపాయల చెక్కును అందించారు. మిగిలిన ఆర్థిక సహాయం, అవసరమైన సదుపాయాలను దగ్గరుండి చూసుకోవాలని కలెక్టర్‌కు అప్పగించారు.

పేదలకు అందని ద్రాక్షలా నిత్యావసర వస్తువులు

విశాలాంధ్ర - భీమిలి: ప్రజల అవసరాలకు.. ప్రభుత్వ తీరుకు ఎటువంటి సంబంధం లేని విధంగా రాష్ట్రంలో వైసీపీ పాలన సాగుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా నిత్యావసర వస్తువుల ధరలు భగ్గుమంటున్నాయని అన్నారు. ప్రజలు నిత్యం ఉపయోగించే నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయలేని ప్రభుత్వానికి పాలించే అర్హత ఉందా..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదని లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి ప్రజలనెత్తిన అప్పుల కుంపటి పెడుతుందన్నారు.

చిగుళ్ళ వాధిని అశ్రద్ధ చేయొద్దు

విశాలాంధ్ర - మధురవాడ: నోటి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని చిగుళ్ళవ్యాధి వంటి వాటిని అసలు అశ్రద్ధ చేయొద్దని గీతం దంత వైద్య కళాశాల, ఆస్పత్రి వైద్య నిపుణులు సూచించారు. నోటి పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆస్పత్రి పెరియోడాంటిక్స్ విభాగం అధిపతి డాక్టర్ డి.త్రినాధ్ కిషోర్ మాట్లాడారు. చిగుళ్ళ వ్యాధి తీవ్రతను బట్టి దంతవైద్యంలో "పెరియోడాంటిస్ట్" నిపుణులు ప్రత్యేక చికిత్స అందిస్తారని అన్నారు. కార్యక్రమంలో గీతం దంత కళాశాల ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ విజయరామరాజు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో మెనూను పర్యవేక్షించిన ఏటీడబ్ల్యూఓ

విశాలాంధ్ర - పెదబయలు: మండల కేంద్రంలో ఉన్న పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, ఏకలవ్య పాఠశాల, గురుకుల పాఠశాల కళాశాల, వసతి గృహాలలో మెనూ సక్రమంగా అందడం లేదంటూ పలు దినపత్రికల్లో వచ్చిన కథనాలకు ఎట్టకేలకు సంబంధిత అధికారులు స్పందించారు. ఇటీవల కాలంలో సీత గుంట పంచాయతీ సర్పంచ్ వి.మాధవరావు, ఎంపీటీసీ కె.బొంజుబాబు, గండేరు జీవన్ కుమార్, గంగాధరం పలు పంచాయతీల సర్పంచుల బృందం ఆయా వసతి గృహాలలో మెనూపై ఐటీడీఏలో పీఓకు ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు స్పందించిన ఏటీ డబ్ల్యూ కె.పుష్పలత మంగళవారం స్థానిక గురుకుల పాఠశాలలో మెనూ పర్యవేక్షించారు. మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారా లేదా అనేది ఆరా తీశారు. మెనూ సక్రమంగా అమలు చేయకపోతే చర్యలు తప్పవని సెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వసతి గృహాల్లో సందర్శిస్తూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

అప్పన్నను దర్శించుకున్న మంత్రి వేణుగోపాల్

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవ శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ వెల్ఫేర్, ఐ అండ్ పి ఆర్ సినిమా ఆటోగ్రఫీ మంత్రి శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ దర్శించుకున్నారు. సహాయ కార్యనిర్వహణాధికారి సూర్య భ్రమరాంబ, పర్యవేక్షకులు సునీల్ కుమార్ ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనానంతరం ఏఈఓ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

జగనన్నకు చెబుదాం జిల్లా నోడల్ ఆఫీసర్‌గా డీఆర్‌డీఏ పీడీ

విశాలాంధ్ర - గొలుగొండ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి జిల్లా నోడల్ ఆఫీసర్‌గా అనకాపల్లి జిల్లా డీఆర్‌డీఏ పీడీని లక్ష్మీపతిని జిల్లా కలెక్టర్ నియమించడం పట్ల ప్రజా సంకల్ప వేదిక జిల్లా కె.త్రినాథ్‌రావుతో పాటు నర్సీపట్నం డివిజన్ కన్వీనర్ దుల్ల వీరబాబులు హర్షం వ్యక్తం చేశారు.

మొక్కలను సంరక్షించుకోవాలి

విశాలాంధ్ర - అనంతగిరి: కొత్తూరు పంచాయతీ దంసరాయి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నుంచి ఇచ్చిన మొక్కలను రైతులు నాటుకొని సంరక్షించుకోవాలని ఎంపీడీఓ ఏవీవీ కుమార్ అన్నారు. మొక్కలు నాటినందుకు, గొయ్యిలు తవ్వినందుకు, మొక్కలకు నీరు పోసినందుకు కూడా డబ్బులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టీఏ కొండబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రావణి, రైతులు సారా, పైడితల్లి, వాలసి, చంద్రయ్య పాల్గొన్నారు.

హోమియో వైద్యుడు హరిప్రసాద్ అకాల మృతి

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగులకు చెందిన హోమియో వైద్యుడు డాక్టర్ ఎం.హరిప్రసాద్ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈయన మృతికి పలువురు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, షిరిడి సాయి సేవ ట్రస్ట్, సేవాదళ్ ప్రతినిధులు సంతాపం తెలియజేశారు. ఈయన వినతండ్రి డాక్టర్ చిన్నబ్బాయి ఆధ్వర్యంలో హోమియో వైద్యం చేస్తూ గ్రామస్తులకు ఎంతో సుపరిచితులుగా ఉన్నారు. ఈయన మృతితో మాడుగులలో విషాదచాయలు అలుముకున్నాయి.

కార్మిక నేత వీవీఆర్‌కు నివాళి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: కార్మిక నేత స్వర్గీయ వి.వి.రామారావు ద్వితీయ వర్ధంతి మంగళ వారం ఉక్కు నగరం ఏఐటీయూసీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. వివి రామారావు చిత్ర పటానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. స్టీల్ ఏఐటీయూసీ అధ్యక్షులు కే.ఎస్.ఎన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ మాట్లాడుతూ వి.వి.రామారావు కార్మికుల సమస్యల పట్ల అంకిత భావంతో పని చేశారని గుర్తు చేశారు. అనేక కార్మిక ఉద్యమాలలో కీలకంగా పని చేసిన ఆయన కార్మిక వర్గానికి ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టీల్ అదనపు ప్రధాన కార్యదర్శి జె. రామకృష్ణ, నాయకులు మిశ్రా, కె.రాజబాబు, తాండ్ర కనక రాజు, టి.ఎస్.ఎన్, మంత్రి రవి, జి. ఆనంద్ , బి.ఎం.ఎల్. నాయుడు, త్రినాథ్ పాల్గొన్నారు.

వర్సిటీ అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రశంసలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని మంగళవారం సందర్శించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏయూ ప్రగతిపై వర్సిటీ ఉన్నతాధికారులను అభినందించారు. ఏయూలో గత కొంతకాలంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, మౌలిక సదుపాయాల కల్పన, విద్యా పరిశోధన ఇతరత్రా అంశాల కోసం ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి సీఎంకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టర్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, అవంతి ఫీడ్స్ అధినేత ఇంద్ర కుమార్, ఏయూ సెనేట్ సభ్యులు డాక్టర్ కుమార్ రాజా, ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్రప్రసాద్, కె.శ్రీనివాసరావు, జి.సషి భూషణరావు, ఏ.నరసింహారావు, టి.శోభ శ్రీ, ఎస్.కె భట్టి, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.జేమ్స్ స్టీఫెన్, ఇంక్యుబేషన్ సెంటర్ సీఈవో రవి ఈశ్వరపు, ఆచార్య కృష్ణ మంజరి పవర్, టి.షారోన్ రాజు ఆచార్య ఎన్ఏడి పాల్, ఆచార్య కె. బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురంలో జనంతో జనసేన

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురంలో జంక్షన్లో జనంతో జనసేన రెండో రోజు కార్యక్రమంలో భాగంగా వేములవలస ఎస్సీ కాలనీ పరిధిలో ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి జనసేన పార్టీ ముందుకు నడుస్తుందని భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ సందీప్ పేర్కొన్నారు. అర్హులైన యువకులకు 10 లక్షల రూపాయలు రుణ సాయం, ప్రతి ఏటా ఐదు లక్షల ఉద్యోగాలు, ఉచితంగా ఇసుక పంపిణీ, ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయడం వంటి వాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో బి.వి.కృష్ణయ్య, ఈ.యన్.ఎస్.చంద్రరావు, ఎన్.ఎన్.నాయుడు, శాఖరి శ్రీనుబాబు, మజ్జి శ్రీను, దుక్క వెంకటరావు, ఉప్పాడ యశోద, బాలు, నాని, మీసాల నాగేశ్వరరావు, మూర్తి, గోవిందు, అప్పలరాజు, అభి శివ కృష్ణ, ప్రశాంత్ కుమార్, కృష్ణ, దుర్గా నరసింహనాయుడు పాల్గొన్నారు.

కంప్యూటర్లు వితరణ

విశాలాంధ్ర - నక్కపల్లి: హెటిరో పరిశ్రమ వారి సౌజన్యంతో 3 లక్షల విలువ చేసే కంప్యూటర్లు, డెస్కటాప్‌లు మంగళవారం హెటిరో ప్రతినిధులు చేతులు మీదగా జిల్లా పంచాయితీ అధికారిణి శిరిషా రాణికి అందజేసారు. ఈ మేరకు పరిపాలనా సౌలభ్యం కోసం ఈ కంప్యూటర్లు జిల్లా పంచాయితీ కార్యాలయానికి అందజేయడం జరిగిందని, అకౌంట్ డిపార్టుమెంట్ జిఎం జి.సుబ్బారావెడ్డి, సేఫ్టీ డిపార్టుమెంటు ఎస్.కుళ్లాయి రెడ్డి, సీనియర్ జిఎం రాజారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వీసం రామకృష్ణ, ఎంపిడివో శ్రీనివాస్, ఏవో సీతారామరాజు, ఈఓపీఆర్డీ నారాయణరావు, పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ఆనందపురం: వేములవలస శ్రీ వెంకటేశ్వర స్కూల్ ఎదురుగా సోమవారం జరిగిన ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకెళ్తే ఉమ్మడాల చంద్రమౌళి వయసు 43 సంవత్సరాలు దుర్గా నగర్ విశాఖపట్నం కూలీ పనులు చేస్తూ భార్య వెంకటలక్ష్మి ఇరువురు భార్యాభర్తలు జీవనం గడుపుతున్నారు. మృతుడు మామగారు శ్రీకాకుళంలో ఉండగా భార్యను తీసుకొని వెళ్లి మరల వస్తుండగా మార్గమధ్యంలో లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా స్కూటీని ఢీకొట్టడంతో ప్రమాదం జరిగి బలమైన గాయం కావడంతో కేజిహెచ్ ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలో మార్గమధ్యంలో చనిపోయారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్‌వి సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మురుగు నిల్వలతో ఇంటి ప్రహరీకి బీటలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని 12వ వార్డు పండరీపురం వీధిలోని మురికి కాలువలో మురికి వెళ్లే మార్గంలేక మురికి నిల్వ ఉండి పోయి పక్కనే ఉన్న ఇంటి గోడలు బీటలు వేస్తున్నాయని వైసీపీ నాయకులు కేశనకుర్తి సత్తిబాబు తెలిపారు. కాలువలో మురికి నిల్వ ఉండకుండా చూడాలని పంచాయతీకి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. ఎప్పుడు కూలిపోతాయో అన్న భయంగా ఉందని తెలిపారు. గోడల పక్కనే ఉన్న కుళాయి వద్ద మహిళలు ఉదయం, సాయంత్రం మంచినీరు పట్టుకుంటారని వారంతా ఉన్న సమయంలో బీటలు వారిన గోడలు కూలిపోతే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు కాలువలో మురికి నిల్వ ఉండకుండా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని కేశనకుర్తి సత్తిబాబు డిమాండ్ చేశారు.

సిబ్బంది సమన్వయంతో జగనన్న సురక్ష విజయవంతం

కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జగనన్న సురక్ష ద్వారా జిల్లాలో 522 సచివాలయాల పరిధిలో 5,28,814 కుటుంబాలకు సంబంధించి 3 లక్షల 59 వేల 951 ధ్రువపత్రాలను జూలై నెలలో అందజేశారని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజుకు సగటున పదివేల పత్రాలను అందించడం జరిగిందన్నారు. వివిధ శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసి అర్హులకు దృవపత్రాలు అందించారన్నారు. సమస్యలు మిగిలి ఉన్నట్లయితే 1902 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ఈ సందర్భంగా వివాహ ధృవపత్రం రిజిస్ట్రార్ కార్యాలయం జారీ చేసినది కావాలంటున్నారని విలేకరులు చెప్పగా 60 రోజుల వరకు సచివాలయ ధృవపత్రం పనిచేస్తుందని వివరించారు. జిల్లాలో మొత్తం 3 లక్షల 61 వేల 880 అభ్యర్థనలలో 3,59,951 సేవాపరమైన వాటిలో 3,50,066 పరిష్కరించడం జరిగిందని 3,330 తిరస్కరించగా 6,555 అపరిష్కృతంగా (పెండింగ్) ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ్ రాజ్, జీవిఎస్ డబ్లుఎస్ ప్రత్యేక అధికారి మంజులవాణి పాల్గొన్నారు.

3న మన్యం బంద్ విజయవంతం చేయండి

విశాలాంధ్ర - జి.మాడుగుల: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆదివాసీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 3న జరిగే రాష్ట్ర మన్యం బంద్ విజయవంతం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు సాగిన ధర్మన్న పడాల్ కోరారు. మణిపూర్ మారణ హెూమాన్ని ఆపాలని, మోడీ ప్రభుత్వం తెచ్చిన నూతన అటవీ సంరక్షణ చట్టం రద్దు చేయాలని, బోయ వాల్మీకిలను ఎస్టీలో చేర్చరాదని డిమాండ్లతో బంద్ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి కొటారి కోటేశ్వరరావు, ఆదివాసీ గిరిజన మహిళ సంఘం మండల అధ్యక్షురాలు ఎ.శ్రీ లతలు పాల్గొన్నారు.

ముంచింగిపుట్టు: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజనుల వ్యతిరేక చర్యలకు నిరసనగా ఈనెల 3 తేదీన తలపెట్టిన మన్యం బందును అన్ని వర్గాల ప్రజాలు సహకరించి విజయవంతం చేయాలని గిరిజన సంఘం జిల్లా సభ్యులు కె.త్రినాథ్, మండల అధ్యక్షుడు శ్రీను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ ఆదివాసులపై కార్పొరేట్ మతోన్మాద శక్తుల పైశాచిక మరణకాండ ఆపాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన అటవీ సంరక్షణ చట్టాన్ని రద్దు చేయాలని, ఆంధ్ర రాష్ట్రంలో బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించే చర్యలను మానుకోవాలని తదితర డిమాండ్లతో బంద్ చేపడుతున్నట్టు తెలిపారు. 3న జరిగే బంద్‌కు గిరిజన ప్రజాసంఘాలు, మేధావులు, యువకులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు సహకరించి జయప్రదం చేయాలన్నారు.

సీఎం స్వాగత కార్యక్రమానికి తరలివెళ్లిన నాయకులు

విశాలాంధ్ర - మల్కాపురం: విశాఖ నగర పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి పారిశ్రామిక ప్రాంత వాసులు ఘన స్వాగతం పలికారు. సీఎం స్వాగత కార్యక్రమానికి ఆదారి ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం పారిశ్రామిక ప్రాంత ఏడు వార్డుల కార్పొరేటర్‌లు, నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో భారీగా ఎయిర్పోర్ట్ వద్దకు తరలి వెళ్లారు.

విశాలాంధ్ర
➡ విశాఖపట్నం
➡ అనకాపల్లి
➡ అల్లూరి సీతారామరాజు

విద్యార్థులను ప్రశంసించిన ఎస్ఐ

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలను జడ్డంగి ఎస్ఐ టి.రఘునాథరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా 2022-23 సంవత్సరంలో పదవ తరగతి అత్యధిక మార్కులు పొందిన మొదటి ముగ్గురు విద్యార్థులకు మెమోంటోలను అందజేసి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లుంగపర్తిలో తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర - అనంతగిరి: అమెరికా ఇండియన్ ఫౌండేషన్, ఐసిడిఎస్ హెల్త్ స్టాఫ్ ఆధ్వర్యంలో లుంగపర్తి గ్రామంలో తల్లిపాలు వారోత్సవాలు చేపట్టారు. అధ్యక్షులు డాక్టర్ మంజు భార్గవి మాట్లాడుతూ 7,8,9, నెలలు గర్భవతులకు, పుట్టిన వెంటనే ముర్రుపాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సంజీవరావు, హెచ్‌వి మేడం, పి.వి లక్ష్మి, మాస్సీ మండల్ కోఆర్డినేటర్ సంపత్ కుమార్, మాస్సీ క్లస్టర్ కోఆర్డినేటర్ కె.అప్పలకొండ, అంగన్వాడి టీచర్, డి.సంగీత, మాస్సీ మిత్ర డి.ఈశ్వరరావు, ఎంపిహెచ్ఈఓ సంజీవరావు పాల్గొన్నారు.

రావికమతం: పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు ఇవ్వడం వలన వ్యాధినిరోధక శక్తి పెరగడంతోపాటు, మొదటి టీకాగా ఉపయోగపడుతుందని కొత్తకోట సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. ప్రతి ఏడాది తల్లి పాలు వారోత్సవాలు ఆగస్ట్ 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ వారోత్సవాలలో భాగంగా పి ఒ ఉషారాణి ఆదేశాలు మేరకు

కొత్తకోట సెక్టార్లో 9వ అంగన్వాడీ కేంద్రం నందు 7,9సెంటర్లు కలిపి వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాలు ప్రాముఖ్యత గురుంచి వివరించారు. ఈకార్యక్రమంలో ఏ ఎన్ ఎం వరలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి సౌజన్య,అంగన్వాడీ కార్యకర్తలు సత్యవేణి, జ్యోతి, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దృష్టికి ముంపు సమస్యలు

విశాలాంధ్ర - ఎటపాక: ఎమ్మెల్సీ అనంత బాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి చింతూరు మండలంలోని గోదావరి వరద ముంపు బాధితుల కుటుంబాలను కలసి, సహాయక చర్యల గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. అనంతరం ఎటపాక మండలంలోని గుండాల సచివాలయ పరిధిలో ఉన్న పలు సమస్యలను గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, కన్నాయి గూడెంలో ఉన్న పలు సమస్యలను, వర్మా బాలకృష్ణ, ఇద్దరూ కలిసి వాళ్ల సచివాలయ పరిధిలో ఉన్నటువంటి పలు సమస్యలను అనంత బాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జెడ్పిటిసిలు, సొసైటీ ప్రెసిడెంట్, వివిధ కార్పొరేషన్ల శాఖల చైర్మన్లు డైరెక్టర్లు, కో ఆప్షన్ మెంబర్, సర్పంచులు, వైస్ సర్పంచులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అన్నదానం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: ఇటీవల భారీ వర్షాల కారణంగా గోదావరి శబరి నదులు గోదావరి శబరి నదులు ఉప్పొంగి ప్రవహించడంతో ముంపునకు గురైన గ్రామాల ప్రజలు రేఖ పల్లి లో పునరావాస కేంద్రాలలో గుడారాలలో తలదాచుకున్న వరద బాధితులకు మంగళవారం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి, మాజీ ఎంపీ సోడే రామయ్య, అరకు పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంఘం శ్రీకాంత్, అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, కార్యదర్శి బురక కన్నారావు, జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - సీలేరు: విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపి పవర్ జేఏసి పిలుపుమేరకు మంగళవారం డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం నుండి మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యమ్రంలో విద్యుత్ పవర్ జేఏసి నాయకులు, విద్యుత్ కార్మికులు, కాంట్రాక్టు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

యువతకు క్రికెట్ కిట్ అందజేత

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం సాగరం పంచాయతీ సాగరం పాతకాలనీ యువతకు మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ సాగరం జనసేన నాయకులు పాము నాగరాజు చేతుల మీదుగా ఒక క్రికెట్ కిట్‌ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజు మాట్లాడుతూ ప్రతి పంచాయతీకి ఇస్తున్న ప్రక్రియలో మా సాగరం పంచాయతీకి గతంలో సురవరం గ్రామంకి ఇప్పుడు మా గ్రామంకి ఇచ్చినందుకు రాయపురెడ్డి కృష్ణకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గట్టా రామారావు, సాగరం పంచాయతీ జనసేనకు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

విశాలాంధ్ర- గోపాలపట్నం: ఒక రోజు పర్యటనలో భాగంగా విశాఖపట్నం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి విశాఖ విమానాశ్రయంలో మంత్రులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రి, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, పార్లమెంటు సభ్యులు ఎంవీవీ.సత్యనారాయణ, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లేపల్లి సుభద్ర, జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున, నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ, జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, అదీప్ రాజ్, వి.ఎం.ఆర్.డి.ఏ చైర్ పర్సన్ అక్కరమని విజయనిర్మల, డిసిసిబి చైర్మన్ కోలా గురువులు, రెవెన్యూ డివిజినల్ అధికారి హుస్సేన్ సాహెబ్ తదితరులు ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికారు. ముఖ్యమంత్రితోపాటు జిల్లా ఇంచార్జ్, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఉన్నారు.

తీవ్ర రూపం దాల్చిన పోర్టు కార్మికుల పోరాటం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: అధాని గంగవరం పోర్టు కార్మికులకు తక్షణమే వేతనాలు పెంచాలని కార్మికుల పోరాటం తీవ్రరూపం దాల్చింది. ర్యాలీగా బయలుదేరి గంగవరం పోర్ట్ గేటుకు చేరుకునే సమయంలో పోలీసులు అడ్డగించగా బార్కేడ్లను తోసుకొని పోరాట కమిటీ సభ్యులు ఏ. ఐ.టి.యూసి జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ, గంగవరం పోర్టు కార్మికులు లోపలకు చొచ్చుకొని పోయారు.

జి.అయోధ్యరాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అయోధ్యరాం మాట్లాడుతూ అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ శ్రమ దోపిడీకి గంగవరం పోర్టు యాజమాన్యం పాల్పడుతుందని విమర్శించారు. జీతాలు పెంచాలని కార్మికులు అడిగితే ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని అన్నారు. సీపీఐ గాజువాక నియోజకవర్గం కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తున్న కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రంలో మంత్రి రాజశేఖర్, నరసింగరావు, నీరుకొండ రామచంద్రరావు, కేఎస్ఎన్ రావు, రాకేశ్ రెడ్డి, 78వ వార్డు కార్పొరేటర్ వి గంగారాం తదితరులు పాల్గొన్నారు.

స్థాయిని మించి రాజుబాబు మాట్లాడడం తగదు

విశాలాంధ్ర - చీడికాడ: వైసీపీ మండల అధ్యక్షుడు రాజుబాబు స్థాయిని మించి మాట్లాడడం మంచి పద్ధతి కాదని టీడీపీ మండల అధ్యక్షుడు పోతల చిన్నమనాయుడు, కార్యదర్శి బొబ్బది తాతారావులు అన్నారు. మండలంలోని దండిసురవరం గ్రామంలో మంగళవారం నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నువ్వంటే ఏమిటో నీవు చేసిన అవినీతి ఏమిటో వరాహపురం గ్రామంలో అందరికీ తెలుసునన్నారు. మరొకమారు మాజీ ఎమ్మెల్యే రామానాయుడుపై నోటికి వచ్చినట్లు మాట్లాడితే మర్యాదగా ఉండదని హెచ్చరించారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని రామానాయుడు సూటిగా ప్రశ్నిస్తే వైకాపా నాయకులతో మాట్లాడించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జైతవరం ఎంపీటీసీ పైలా ముత్యాలనాయుడు, వరాహపురం టిడిపి గ్రామ అధ్యక్షుడు పోతుబంటి రాజు, కార్యదర్శి వెంకటరమణ, కొల్లి పైడినాయుడు, గణపతి చిన్నంనాయుడు, చెల్లయ్య కోన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం ఎమ్మెల్యేకు క్షీరాభిషేకం

విశాలాంధ్ర - గొలుగొండ: నర్సీపట్నం నియోజకవర్గంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ కార్యక్రమాలకు మద్దతుగా మంగళవారం జోగుంపేటలో వైస్ ఎంపీపీ జక్కు నాగమణి ఆధ్వర్యంలో పట్ల ఉమా

శంకర్ గణేష్‌కు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ తన రాజకీయ స్వలాభం కన్నా ప్రజా శ్రేయస్సే మిన్నని భావించి నర్సీపట్నం ప్రధాన రహదారి విస్తరణతో పాటు ఎన్నో ఏళ్లపాటు అభివృద్ధికి నోచుకోని ఆరిలోవ అడవి రోడ్డు మార్గం విస్తరణ చేయడం అభినందనీయమని ఇటువంటి సాహసోపేతం నిర్ణయం తీసుకున్న ఉమాశంకర్ గణేష్ ఎంతో ఆశయం కలవాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి జక్కు అప్పల స్వామి నాయుడు, జోగంపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు పంచడ నాగరాజు, సాలిక మల్లవరం పార్టీ అధ్యక్షుడు పెదిరెడ్ల అప్పలనాయుడు, వేముల సత్యనారాయణ, గొలగనప్పారావు, కడిం గంగన్న, కళ్యంపూడి శ్రీను, గొర్లి కన్నయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి: ఎంపీపీ

విశాలాంధ్ర - అనంతగిరి: ఉన్నతాధికారుల దృష్టికి గుమ్మకోట గురుకుల పాఠశాల సమస్యలను తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ శెట్టి నీలవేణి అన్నారు. సర్పంచ్ పాగి అప్పారావు, ఎంపీటీసీ సిరగం అశోక్, కో ఆప్షన్ సభ్యుడు షేక్ మదీనా తదితరులతో కలిసి మంగళవారం గురుకుల పాఠశాలలను పరిశీలించారు. ముందుగా విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో డార్మెటరీ పూర్తిస్థాయిలో అందుబాటులో లేదని దానివల్ల తరగతి గదుల్లోనే విద్యార్థులు రాత్రి వేళలో పడుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అదనంగా బోరు మంజూరు చేయాలని, పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, క్రీడా మైదానాన్ని అభివృద్ధి పరచాలని ప్రిన్సిపల్ లక్ష్మణ్ మూర్తి ఎంపీపీ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ కన్నయ్య, వార్డు సభ్యులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర - రావికమతం: అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి మంగళవారం రావికమతం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా కొత్తకోట పీహెచ్‌సీని పరిశీలించి ఆశా డే సందర్భంగా సమావేశమైన ఏఎన్ఎం, ఆశాలతో కొద్దిసేపు ముచ్చటించారు. అసంక్రమిత వ్యాధుల సర్వే (ఎన్ సీ డి)పై ఆరా తీశారు. పి హెచ్ సి కి వచ్చే రోగులను ఆధార్ కార్డు ద్వారా ఆభా యాప్‌లో నమోదు చేయాలన్నారు. పీహెచ్‌సీ భవనం నిర్మాణానికి తమ స్థలాన్ని ఇచ్చి ఉపాధి కోల్పోయామని తమ కుటుంబానికి పీహెచ్సీలో ఉపాధి కల్పించాలని కొత్తకోటకు చెందిన అయితి నానాజీ దంపతులు జిల్లా కలెక్టర్‌ను కోరగా వారి సమస్యపై నివేదిక తయారుచేసి తనకు అందించాలని డిఎం అండ్ హెచ్‌వోకు సూచించారు. అనంతరం జడ్ కొత్త పట్నం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులచే పలు ప్రశ్నలకు జవాబులు అడిగి తెలుసుకున్నారు. కొత్తపట్నం, గంపవానిపా లెం, చీమల పాడు పంచాయితీలలో పలు గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందిగా మారిన కాలువ గట్టు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు కో ఆప్షన్ మెంబెర్ రమణబాబు ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ స్మరన్ రాజు, డిఈఒ వెంకట లక్ష్మమ్మ, ఐసిడిఎస్ పీడీ అనంతలక్ష్మి, విఒ ఉషారాణి, తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపీడీఓ వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ సేవా దృక్పదంతో మెలగాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్

విశాలాంధ్ర - పాయకరావుపేట: సేవా దృక్పదంతో ప్రతీ ఒక్కరూ మెలగాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ అన్నారు. మండలంలోని శ్రీరాంపురం గ్రామం వద్ద ఉన్న ప్రేమా స్వరూపి మినిస్ట్రీస్ 8వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తోట నగేష్ మాట్లాడుతూ భారతదేశం సర్వ మత సమ్మేళనం అన్నారు. సమాజానికి సేవ చేసేందుకు సంఘాలు, మినిస్ట్రీలు ముందుకు రావాలన్నారు. ప్రేమా స్వరూపి మినిస్ట్రీస్‌పై కొంతమంది రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు కావాలనే కేసులు బనాయించారని ఆరోపించారు. బ్లాక్ మెయిల్‌కు పాల్పడి తప్పుడు కేసులు పెట్టించారని విమర్శించారు. అన్నదానం కన్నా విద్యాదానం గొప్పదని అన్నారు. మణిపూర్ సంఘటన బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ఆత్మ చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. పీసీసీ డెలిగేట్ జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రేమా స్వరూపి మినిస్ట్రీస్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. వికలాంగులకు, వితంతువులకు ప్రతీ నెలా రెండు వేల రూపాయలు అందించడం అభినందనీయమన్నారు. ముఖ్య అతిధులు తోట నగేష్, జగతా శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీ శివకుమారి, పెదపాటి మేఘరంజన్, కట్టా దొరబాబు లను మినిస్ట్రీస్ నాయకులు ఘనంగా సన్మానించి, మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమా స్వరూపి మినిస్ట్రీస్ నాయకురాలు లిల్లీ, ప్రేమదాసు, ప్రేమకుమార్, ప్రశాంత్, హోసన్న మినిస్ట్రీస్ పాస్టర్ జాన్ వెస్లీ, సింగర్ నిస్సీజాన్, పాస్టర్లు జాన్ వెస్లీ, కాటూరి మోజెస్, నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - చింతపల్లి: మన్యంలో జనసేన పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, యువతి, యువకులు సంసిద్ధులు కావాలని మండల కమిటీ జనసైనికుడు ఉల్లి సీతారాం అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలను సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న భారాన్ని మా ప్రశ్నకు బదులేది అనే కరపత్రాలు ముద్రించి పంపిణీ చేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలకు మేలు జరగాలంటే మార్పు ముఖ్యమని, మార్పు కోసమే జనసేన పార్టీ రాష్ట్రంలో ఏర్పడిందని, 2024 సార్వత్రిక ఎన్నికలలో కచ్చితంగా మార్పు వస్తుందని, ఆ మార్పుకు ప్రజలందరూ కంకణం కట్టుకుని ముక్తకంఠంతో వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. అనంతరం కొయ్యూరు మండలం గదభపాలెం పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు మంగళవారం చింతపల్లి మండలం మడిగుంట గ్రామంలో ఉల్లి ప్రసాద్, ఉల్లి మహేంద్ర, ఉల్లి దశరథ్, ఉల్లి గణేష్, కూడ రాజు జన సైనికులు సీతారాం, అబ్బాయి దొర ల సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికుడు, మడిగుంట వార్డు సభ్యుడు కూడ అబ్బాయి దొర తదితరులు పాల్గొన్నారు.

శాంతించిన గోదారి శబరి నదులు

విశాలాంధ్ర - చింతూరు: గత 10 రోజులుగా గోదావరి పొంగి ప్రవహించడంతో, పోలవరం కాపర్ డ్యాం ఎగపోటుతో శబరి నది ఎగపోటుకు గురైంది. దీంతో శబరి నది పరివాహక ప్రాంతాలైన కల్లెరు, కుయ్ గుర్, ముకునుర్, ఎజీ కొడేరు, మల్లేతోట, చింతూరు, చిడుముర్ గ్రామాలు మునిగిపోయాయి. గత 15 రోజులుగా భయం గుప్పెట్లో ఆయా గ్రామాల వారు ఉన్నారు. సోమవారం రాత్రికి పూర్తిగా వరద తొలగిపోవడంతో అటు ప్రజలు, ఇటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మంగళవారం కల్లేరు, చట్టి, కొమ్మూరు, ముకునూరు, ఏజ్ కోడేరు, చింతూరు తదితర గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు అధికారులు చేపట్టారు. బ్లీచింగ్ చల్లారు. దెబ్బతిన్న రహదారులు మంగళవారం మరమ్మతులు చేస్తున్నారు. చింతూరు నుండి విఆర్ పురం వెళ్లే రహదారిలో జలివారిగూడెం వాగు వద్ద సప్టాపై, సోకులేరు వాగుపై చేరుకున్న బురదను డోజర్ల సాయంతో బురదను తొలగించారు. చింతూరు నుండి సంతపాకలు వెళ్లేదారిలో వరదలకు కొట్టుకొచ్చిన చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రసాద్ ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన తొలగించి శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టారు. చింతూరు నుండి ఒడిశా వెళ్లే జాతీయ రహదారి 326 వరద లకు కొట్టుకుపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ సెక్రెటరీ సురేష్ ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు గావించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, సబ్ కలెక్టర్ బన్సల్, ఐ టి డి ఏ పి ఓ సూరజ్ గనేరో పర్యవేక్షణలో చింతూరులో బస చేసి, పునరావాసులకు సహాయ కార్యక్రమాలు చేపడుతున్నారు.

బహిర్గతమైన బీజేపీ నయవంచన

ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు

విశాలాంధ్ర - పెందుర్తి: రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమైన విభజన హామీల అమలులో, కేంద్రంలోనున్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నయవంచన మరో మారు స్పష్టమైందని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్లో కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి రాష్ట్ర ప్రయోజనాలకు చెల్లు చీటీ రాసినట్లు స్పష్టంగా చెప్పారని, అయినా బిజెపి నేతలు ఆడుతున్నట్లు ఆడుతూ వారెక్కిన పల్లకిని బహు భద్రంగా మోస్తున్న రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీల నేతలకు ఏమాత్రం చీమకుట్టినట్టు కూడా లేకపోవడం దారుణమని మండిపడ్డారు. కడప ఉక్కు సాధ్యం కాదంటూ దుగ్గిరాజుపట్నం పోర్టు కుదరదు అంటూ కేంద్ర మంత్రిత్వ శాఖ తాజాగా చేసిన ప్రకటన రాష్ట్ర ప్రయోజనాలను విభజన హామీలను పూర్తిగా విస్మరించినట్లేనని పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ తిరస్కరించడం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు కేటాయించకపోవడంపై ఎక్కడికక్కడ అసంతృప్తి రగలుతోనే ఉందని, ఇతరులు కళ్ళతో చూసి మన అభిప్రాయాలను మార్చుకుంటే నాశనమే అన్న ప్రఖ్యాత సామాజికవేత్త రచయిత ఫ్రాంక్లిన్ మాటలను నిజం చేసేటట్టు బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి స్వరం తేటతెల్లం చేస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్ ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరం కాదని నిన్న మొన్నటి వరకు ఈ చిన్నమ్మ పలికిన పలుకులు అందరికీ తెలిసినవేనని, పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆమె గళం మారిందన్నారు. కీర్తిశేషులు ఎన్టీ రామారావు తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పరితపించారని, ఆయన స్ఫూర్తితో ఆంధ్రుల పక్షాన ఉండవలసినటువంటి ఆమె ఇలా వ్యవహరించడం అంటే తెలుగు ప్రజలకు ముఖ్యంగా విశాఖ వాసులకు ద్రోహం చేయడం అవుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో అధికార,ప్రధాన ప్రతిపక్ష పార్టీలు దోబూచులాట ధోరణి మానుకుని, రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని వెంకటరావు విజ్ఞప్తి చేసారు. పార్లమెంట్ లోను, బయట బిజెపి దుర్మార్గాన్ని ఎండ కట్టాలన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల నుండే ఆ నిలదీత ప్రారంభం కావాలని, దీనికి లోక్ సభ ముందు ఇప్పటికే వచ్చి ఉన్న అవిశ్వాస తీర్మానం మంచి అవకాశమని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల వైసిపి, టిడిపి, జనసేనలో చిత్తశుద్ధికి కూడా ఈ వేదిక గీటురాయిగా మారుతుందన్నారు. 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రత్యేక హెూదాలో ఉన్న అన్ని అంశాలను అమలు పరుస్తామని రాహుల్ గాంధీ ఇప్పటికే ప్రకటించారని చెప్పారు. రాష్ట్రంలోను, కేంద్రంలోను కాంగ్రెస్ గెలుపు అత్యవసరమని వెల్లడించారు. కావున ప్రజలు కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం సహకరించాలని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు విజ్ఞప్తి చేసారు.

పెన్షన్‌దారుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - మాకవరపాలెం: పెన్షన్‌దారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ పింఛన్‌దారుల సంఘం అధ్యక్షులు రామారావు అన్నారు. మంగళవారం మండలంలోని తామరంలో పింఛన్‌దారుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లుగా పింఛన్‌దారుల సమస్యల సాధనకు ఎంతో కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ట్రెజరీ అధికారుల దృష్టికి పలు సమస్యలను తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో పింఛన్‌దారుల సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు

విశాలాంధ్ర - మాకవరపాలెం: విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. మాకవరపాలెం మండలంలో చాలా ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలపై చెట్ల కొమ్మలు పడి ఉండటం, కొన్ని చోట్ల పాదులు అల్లుకుపోవడం జరిగింది. దీంతో వర్షాలు కురిసే సమయంలో సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో దీనిని నివారించేందుకు ఏఈ బాలకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి వాటిని తొలగించే చర్యలు చేపట్టారు.

ముమ్మరంగా కూంబింగ్

విశాలాంధ్ర - సీలేరు: ఏఓబి సరిహద్దు సీలేరు పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపడుతున్నారు. అలాగే కూంబింగ్ కూడా నిర్వహిస్తున్నారు. మావోయిస్టు యాక్షన్ టీం సభ్యులు సంచరించే ప్రమాదం ఉందనే భావంతో పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా తనిఖీలను ముమ్మరం చేశారు. సీలేరులో ప్రభుత్వ ఆస్తులు అధికంగా ఉండటంతో వారు అప్రమత్తమయ్యారు. ప్రధానంగా జలవిద్యుత్ కేంద్రం, మెయిన్ డ్యాం రెగ్యులేటర్ ప్రాంతాల్లో ప్రత్యేక బలగాలు తనిఖీ చేస్తున్నాయి. ఒడిశా నుంచి వస్తున్నా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి విడిచిపెడుతున్నారు. అనుమానితులపై ఆరా తీస్తున్నారు.

నిలిచిన రాకపోకలు

విశాలాంధ్ర - చింతూరు: శబరి నది ఇంకా తగ్గకపోవడంతో కొడేరు - వులుమూర్ గ్రామాల మధ్య శబరి నది రోడ్డును మించి వేయడంతో మంగళవారం సాయంత్రం వరకు కూడా రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో రెండు మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంకా ఎన్ని రోజులు వరద ముంపు ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు.

3న మన్యం బంద్

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: మణిపూర్ ఘటనకు నిరసనగా ఈ నెల 3వ తేదీన మన్యం బంద్ చేపడుతున్నట్లు ఆదివాసీ జేఏసి నాయకులు తెలిపారు. మణిపూర్‌లో గిరిజనులపై దాడులు జరగడం చాలా అన్యాయమని, మహిళలను నగ్నంగా ఊరేగించిన వారిపై ఇప్పటి వరకు సరైన చర్యలు చేపట్టలేదని అన్నారు. మండల ప్రజలు వ్యాపారస్తులు, ప్రభుత్వ ఉద్యోగులు మన్యం బంద్‌కి సహకరించాలని కోరారు.

ఘనంగా దగ్గుపల్లి సాయిబాబా పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: వైసీపీ జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా పుట్టినరోజు వేడుకలు పాయకరావుపేటలో దగ్గుపల్లి ఫాలోవర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేక్ కట్ చేశారు. రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఆరోగ్య సిబ్బందికి కిట్లు పంపిణీ చేశారు. 108 సిబ్బందికి బెడ్లుపంపిణీ చేశారు. అలాగే దగ్గుపల్లి సాయిబాబా కార్యాలయంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, పెదపాటి మేఘరంజన్, దేవవరపు రాజేష్‌ఖన్నా, ఇసరపు తాతారావు, దేవవరపు వెంకటేశ్వరరావు, పల్లెల వెంకట్, కొప్పిశెట్టి మోహన్, పిరాధి రాజు, కేశనకుర్తి సత్తిబాబు, గదుల లోవరాజు, నెలపర్తి నాగరాజు, తుమ్మలపల్లి సతీష్, దక్కుమళ్ల నానాజి, పక్కుర్తి లోవకుమార్, గుల్లా నాగు, దాడి సురేష్, మహమ్మద్ సాహిద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై హత్యలకు ప్రభుత్వ విధానాలే కారణం

విశాలాంధ్ర - పెందుర్తి : మహిళలపై హత్యలకు ప్రభుత్వ విధానాలే కారణమని సిపిఎం జోన్ కార్యదర్శి బి. రమణి అన్నారు. వృద్ధురాలు వరలక్ష్మి హత్యను నిరసిస్తూ పోలీస్ స్టేషన్ వద్ద సిపిఎం శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాలంటరీగా చేస్తున్న వ్యక్తి మహిళను హత్య చేస్తే మహిళలకు ఇంక రక్షణ ఎవరని ప్రశ్నించారు. వాలంటీర్‌గా నియమించే ముందు బ్యాక్ గ్రౌండ్ చూడరా అనే అసహనం వ్యక్తం చేశారు. హింసకు వ్యతిరేకంగా ఐద్వా ఆధ్వర్యంలో జాత కూడా నిర్వహించామని పేర్కొన్నారు. మహిళా చట్టాలు పటిష్టంగా అమలు చేయకపోవడమే ఇటువంటి సంఘటనలకు కారణమవి పేర్కొన్నారు. మణిపూర్ సంఘటనను ఇంతవరకు బిజెపి ప్రభుత్వం పరిష్కరించలేకపోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు సిఐటియు నాయకుడు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ఏయూలో రూ.130 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించిన సీఎం జగన్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విశాఖ ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి సందర్శించారు. వర్సిటీలో ఐదు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. వర్సిటీలోని ఫార్మ ఇంక్యుబేషన్, బయో మానిటరింగ్ హబ్ ఎలిమెంట్ భవనాన్ని ప్రారంభించిన అనంతరం అదే వేదిక నుంచి మరో నాలుగు భవనాల శిలాఫలకాల ఆవిష్కరించి ప్రారంభించారు. గత మూడు సంవత్సరాలుగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 18 ప్రాజెక్టులు చేపట్టగా, వీటిలో ఐదు ప్రాజెక్ట్ లను మంగళవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆరంభించారు. టెక్ స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్- ఆ హబ్, ఫార్మ ఇంక్యుబేషన్ - ఎలిమెంట్, ఏయూ డిజిటల్ జోన్ అండ్ స్మార్ట్ క్లాస్ రూమ్ కాంప్లెక్స్-అల్గారిథమ్, ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్(ఏయూ సిబ్), ఏయూ అవంతి ఆక్వా కల్చర్ ఇన్నోవేషన్ స్కిల్ హబ్‌లను సీఎం ప్రారంభించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలో యువతను ఆవిష్కర్తలగా తీర్చిదిద్దడానికి ఉపయుక్తంగా నిలిచే ఈ ఐదు కేంద్రాల ప్రత్యేకతలను, పనితీరు, ప్రగతిని ఏయువిసి ఆచార్య పీవీజీడీ ప్రసాద్ రెడ్డి స్వయంగా ముఖ్యమంత్రికి వివరించారు. కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజని, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కే హేమచంద్ర రెడ్డి, ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.స్యామలరావు, ఏయూ రెక్టర్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, అవంతి ఫీడ్స్ అధినేత ఇంద్ర కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున, జీవి ఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాధన్, ఏయూసెనేట్ సభ్యులు డాక్టర్ కుమార్ రాజా, ప్రిన్సిపాల్ ఆచార్య వై రాజేంద్రప్రసాద్, కె.శ్రీనివాసరావు, జి.సషి భూషణరావు, ఏ నరసింహా రావు, టి.శోభ శ్రీ, ఎస్. కె భట్టి, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. జేమ్స్ స్టీఫెన్, ఇంక్యువేషన్ సెంటర్ సీఈవో రవి ఈశ్వరవు, ఆచార్య కృష్ణ మంజరి పవర్, టి.షారోన్ రాజు ఆచార్య ఎన్‌ఏడి పాల్, ఆచార్య కె. బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ కుటుంబానికి అండగా ఎమ్మెల్యే

విశాలాంధ్ర - హుకుంపేట: సర్పంచ్ పుష్పలమ్మ కుటుంబానికి అండగా ఉంటానని ఆరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మంగళవారం ఉదయం మండలంలోని బారమసి పంచాయితీ నీలంపుట్టు గ్రామంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ మృతిచెందిన విషయం తెలుసుకుని మృత దేహం ఇంటివద్దకు చేరుకు పార్థివ దేహానికి పార్టీ జెండా కప్పి, పూలమాల వేసి ఘనంగా నివాలిలు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరమార్శించారు. కుటుంబ పరిస్తుతులు తెలుసుకున్న ఆయన కుటుంనికి తక్షణమే రూ.10వేలు ఆర్థికసహాయం చేశారు. సర్పంచ్ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని హామి ఇచ్చారు. సర్పంచ్ రాజకీయ "జీవితంలో చేసిన మంచి పనులను, పార్టీలో చేసిన గొప్ప పనులను గుర్తి చేసి ఆవేదన చెందారు. పార్టీ నాయకులతో కలిసి ఆమే ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. అనంతరం అంతిమ యాత్రలో ఆయన పాల్గోన్నారు. మృత దేహం పాడి మోస్తు స్మశానల వరకు ఆయన కన్నీటి వీడ్కోలు. పలికారు. దహన కార్యక్రమంలో జెడ్పిటిసి రేగం మత్స్యలింగం, పంచాయతీల సర్పంచులు వెంకట పూర్ణిమ, శ్యాంసుందర్, సత్యవతి, అప్పలనాయుడు, బొంజుబాబు, మండల నాయకులు కే రామకృష్ణ, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

ముంపు గ్రామాల్లో జనసేన పార్టీ బృందం పర్యటన

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండలంలోని వరద ప్రభావిత గ్రామాల్లో జనసేన పార్టీ బృందం పర్యటించారు. మునిగిన అన్ని గ్రామాలు బురదతో నిండిపోయాయని, రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయని వారు అన్నారు. ఆ పార్టీ బృందంతో వరద బాధితులు తమ గోడును చెబుతూ వరద ముంచినప్పుడు ఎత్తైన ప్రాంతాలకు వెళ్లి ఎంత బాధలు పడ్డామో, వరద తగ్గిన తర్వాత కూడా అంతే బాధలు పడుతున్నామని వడ్డిగూడెం, వడ్డి గూడెం కాలనీ గ్రామస్తులు తెలియజేశారు. మేము ఈ కష్టాలతో బతకలేమని ఆర్థికంగా నష్టపోతున్నామని పోలవరం నష్టపరిహారం ఇచ్చేసి వీలైనంత త్వరగా పునరావాస ప్రాంతాలకు పంపించాలని నిర్వాసితులు తమ గోడు వెల్లబుచ్చు కున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ, నాయకులు బాగుల అంజనరావు, కెచ్చల పోసిరెడ్డి, కోట్ల విజయ రామరాజు, యూత్ నాయకులు గూటాల సమ్మరాజు, కాపారపు పవన్, సాయి, సాయిబాబు, దుర్గేష్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాసిరెడ్డి పద్మ వెంటనే పదవికి రాజీనామా చేయాలి

విశాలాంధ్ర - పెందుర్తి: విశాఖ జిల్లాలో తీవ్ర సంచలనం కలిగించిన వృద్దురాలు కోటగిరి వరలక్ష్మి హత్యోదంతంపై జనసైనికులు పెద్దఎత్తున ఆంధోళనం చేపట్టారు. సుజాతనగర్ కూడలిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. అనకాపల్లి, చోడవరం, మాడుగుల, సబ్బవరం, గాజువాక, పెందుర్తి తదితర ప్రాంతాల నుంచి భారీ ఎత్తున వీర మహిళలు సుజాతనగర్ చేరుకొని నిరసన వ్యక్తపరిచారు. జీవీఎంసీ 95వ వార్డు జనసేన పార్టీ అద్యక్షుడు సేనాపతి సేఖర్ అద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వీరమహిళలు మాట్లాడుతూ వరలక్ష్మిని హత్య చేసిన వాలంటీర్ రాయవరపు వేంకటేశ్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కొందరు వాలంటీర్లు సాగిస్తున్నఅరాచకాలపై విమర్శిస్తే అధికార పార్టీ నాయకులు అంతెత్తున లేచారని, ఇపుడు ఏమి చెబుతారని ప్రశ్నించారు.

కాంట్రాక్టు కార్మికులకు తీరని అన్యాయం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: స్టీల్ ప్లాంట్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘ నాయకులు అన్నారు. కార్మికులకు తగ్గించిన 2400 రూపాయలు ఇవ్వాలని సీఆర్ఎంపి, టీపీపీ విభాగం వద్ద మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చాలిచాలనీ జీతాలతో జీవితం గడుపుతున్న కార్మికులకు జీతాలు తగ్గించటం అన్యాయమన్నారు. ఈ విషయంలో యాజమాన్యం స్పందించి న్యాయం చేయాలని, లేని పక్షంలో ఆందోళన ఉధ్రితం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సీఆర్ఎంపి విభాగాధిపతి పి.శంకర్కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ కాంటాక్ట్ లేబర్ యూనియన్ నాయకులు మంత్రి రవి, నమ్మి రమణ, రామరెడ్డి, వంశీకృష్ణ, కొన రమణ, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

చెలరేగిపోతున్న ఆర్ఎంపి వైద్యులు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలంలోని పలు గ్రామాల్లో సంచి వైద్యులు(ఆర్ఎంపి) వైద్యులు చలరేగిపోతున్నారు. వీరిని కట్టడి చేయాలంటూ ప్రజలు కోరుతున్నారు. ఏ గ్రామంలో చూసిన పది మందికి పైగా సంచి వైద్యులు దర్శనమిస్తున్నారు. ప్రాథమిక వైద్యానికి పరిమితమైన సంచి వైద్యులు నిబంధనలకు విరుద్ధంగా ఎంబిబిఎస్ వైద్యుల కన్నా అధిక వైద్యాన్ని నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా తయారయ్యారు. ఒక్కో సంచి వైద్యుడు దగ్గర ఒక మందుల షాపు కన్నా ఎక్కువ మెడిసిన్ ఉంచుకొని తమ ఇష్టానుసారం ప్రజలకు వైద్యం నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రాథమిక వైద్యం అందించే ఆర్ఎంపి వైద్యులు తమ వివరాలను తెలియజేస్తూ వైద్యం నిర్వహించే చోట బోర్డులు ఏర్పాటు చేయవలసి ఉంది. దీనిపై వెంటనే సంబంధిత పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి ఆర్.ఎం.పి వైద్యుల పనితీరును క్రమ బద్ధీకరించాలని పేద ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

సీఎంకి ఆడారి ఆనంద్ ఘన స్వాగతం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విశాఖ పర్యటనకు నగరానికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వైసీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఘన స్వాగతం పలికారు. సుమారు 25 వేల మందితో విమానాశ్రయము నుంచి ఆర్ అండ్ బి కూడలి వరకు ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడి ప్రజలు, నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విమానాశ్రయం నుంచి ఆర్ అండ్ బి కూడలి వరకు ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతూ భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు. ఆడారి ఆనంద్ కుమార్ పట్ల ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక అభిమానం చూపారు. ఎన్ఏడిలో కలిసిన అనంతరం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన సిబ్బందికి చెప్పి ఆడారి ఆనంద్ కుమార్‌ని తన కాన్వాయ్ లో వెనకాల కారులో ఎక్కించికొని నగరంలో జరిగే కార్యక్రమానికి తీసుకొని వెళ్లారు. ఈ సంఘటన చూసిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆడారి ఆనంద్ కుమార్ పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఉన్న ప్రత్యేక అభిమానం మరొకసారి తేట తెల్లమయింది అని అభిప్రాయపడ్డారు. స్వాగతం పలికిన వారిలో పశ్చిమ నియోజకవర్గానికి చెందిన వివిధ వార్డుల కార్పొరేటర్లు, అధ్యక్షులు, ఇన్చార్జులు కార్యకర్తలు, ప్రజలు అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాడుగులలో పర్యటించిన మేఘాలయ బృందం



విశాలాంధ్ర - వి.మాడుగుల: అనకాపల్లి జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం రైతుసాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మేఘాలయ స్టేట్ రూరల్ లౌలీవుడ్ సొసైటి వారు మాడుగుల మండలం మాడుగుల, ఎం.కోడూరు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసా పద్దతులను ఎల్ఐగా పనిచేస్తున్న గండి శ్రీనివాసరావు పొలంను పరిశీలించారు. రీజనల్ కోఆర్డినేటర్ ఆదిత్య సమక్షంలో మేఘాలయ బృందం సభ్యులు వరి పంట చూసి ఇక్కడ ప్రకృతి వ్యవసాయంలో అచరించిన పద్దతులు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: జీవీఎంసీ 86వ వార్డులో పలు అభివృద్ధి పనులకు గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు కలసి వార్డు శాతావాహన, డాక్ యార్డు కాలనీ, వుడా ఫేస్-3 తదితర ప్రాంతాలకు రోడ్డులు, కాలువల అభివృద్ధికి పనులకు 80 లక్షల రూపాయిలతో మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు బీసీ సెల్ అధ్యక్షులు ఎం మురళీమోహన్, జిల్లా కార్యదర్శి ములికి లోవబాబు, ములికి శ్రీను బొద్ద రమణ, రమేష్ అర్జున్, శ్రీను అప్పలరాజు, సన్యాసిరావు, వెంకటేష్, ప్రసాద్ తదితర్లు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్‌కు సన్మానం

విశాలాంధ్ర - ఎటపాక: అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల కేంద్రంలోని ఆయుర్వేద దవాఖాన ప్రముఖ వైద్యులు జమాల్ ఖాన్ ను తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలానికి చెందిన బండిరేవు వాస్తవ్యులు ప్రముఖ ఆదర్శ రైతులు బిఆర్ఎస్ నాయకులు సాగిన శ్రీనివాసరాజు. జోగిరాజు. వీరభద్ర రాజు. చినరాజు. సుబ్రహ్మణ్యం మంగళవారం జమాల్ ఖాన్ శాలువాతో సన్మానించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుర్వేదం యొక్క గొప్పతనాన్ని దేశం నలమూలాలకు చాటేలా ఢిల్లీ స్థాయిలో ఆయుర్వేద విశిష్టతను సేవలు కొనీయాడారు. వరల్డ్ కాంగ్రెస్ సాంప్రదాయ వైద్యం మూడవ మహసభ అంతర్జాతీయ అంబేద్కర్ కేంద్రంలో న్యూఢిల్లీలో జమాల్ ఖాన్ కు రాష్ట్రీయ అవార్డుతో పాటుగా సిల్వర్ స్టార్ అవార్డుతో సత్కరించడం చాలా ఆనందాన్ని కలిగించిందని ఆ సందర్భంగా పురస్కరించుకుని తాము ఈ విధంగా సన్మానించికోవటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మానె రామకృష్ణ. ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆ భూమిపై సర్వ హక్కులు నావే....

- బాధితుడు కొత్తపల్లి సంతోష్

విశాలాంధ్ర - ఎటపాక: ఆ భూమిపై సర్వ హక్కులు నాకే ఉన్నాయని ఆ భూమి యజమాని కొత్తపల్లి సంతోష్ కుమార్ మంగళవారం మీడియా ముందు తన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామంలోని కొత్తపల్లి సంతోష్ కుమార్ తండ్రి చిన్న రోశయ్య తన భూమిని సర్వే నంబర్211/4/ఆ జమయిల్ గల భూమిని 2011సం లో కౌలు నిమ్మిత్తం బుద్ధరాజు రామచంద్ర రాజు అనే వ్యక్తికి కౌలుకి ఇవ్వడం జరిగిందని, ఒప్పందం ప్రకారం రెండు దాపాలుగా జమయిల్ కటింగ్ చేసుకొని, మూడో కటింగ్ భూ యాజమానకి ఇస్తానని చెప్పి మాకు తెలియకుండా అనుభవ దారి కాలంలో తన పేరు నమోదు చేసుకొన్నాడని ఆయన తెలిపారు. మా భూమిని అనుభవ దారి కాలంలో ఎక్కించుకు న్నావు అడిగితే ఈ స్థలం నాది అని, మీరెవరు రావడానికి అని మాపై బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితుడు వాపోయారు. కొత్త పల్లి చిన్న రోశయ్య వారసత్వం క్రింద నాకు ఇవ్వడం జరిగిందని, కావున నాకు నా కుటుంబానికి పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ న్యాయం చేయాలనీ మీడియా ముందు తన ఆవేదన వ్యక్తం చేశారు.

ఆప్కోస్ ఉద్యోగులకు మరిన్ని సౌకర్యాలు..

సర్క్యులర్ రిలీజ్‌తో హర్షం వ్యక్తం చేసిన యూనియన్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీవీఎంసీ ఆప్కోస్ ఎంప్లాయిస్ పిహెచ్, నాన్ పీహెచ్ విభాగంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఈ ఏడాది జూన్ 27న వెలగపూడి సచివాలయం లో పురపాలక పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీలక్ష్మి, సిడిఎంఏ డైరెక్టర్ పి కోటేశ్వరరావు సమక్షంలో రాష్ట్ర మునిసిపల్ ఎంప్లాయిస్ యూనియన్స్ తో సమావేశం ఏర్పాటు చేసితిరి ఈ సమావేశానికి యూనియన్ గౌరవ అధ్యక్షురాలు ఎం.ఆనందరావు ఆధ్వర్యంలో రిఫరెన్స్ లో ఉన్న సీరియల్ నెంబర్ 10, 11, 12, 15 యూనియన్ తరుపున హాజరై అందులో అనేక అంశాలు పై చర్చలు జరిగాయని, ఆ చర్చలకు అనుగుణంగా మంగళవారం సిడిఎంఏ డైరెక్టర్ ఒక సర్క్యులర్ రిలీజ్ చేశారని యూనియన్ నేతలు తెలియజేశారు. అందులో ప్రధానంగా ఔట్ సోర్సింగ్ కార్మికులకు జీవో ఎమ్మెస్ నెంబర్ 25 ప్రకారం ఎక్స్ గ్రేషియా, ఔట్ సోర్సింగ్ కార్మికులకు నెంబర్ 60 ప్రకారం దహన ఖర్చులు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు వారాంతపు సెలవులు, అదనంగా సంవత్సరానికి 15 సాధారణ సెలవులు జీవో 4459 ప్రకారం ఇవ్వాలి అని మెమో ఇచ్చారని సత్యం తెలియజేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం. ఆనందరావుకు ఆప్కోస్ ఉద్యోగుల తరపున ఆప్కోస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్. సత్యం తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు భేష్

విశాలాంధ్ర - చింతపల్లి: మన్య ప్రాంతంలోని మారుమూల ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలల లోను మెరుగైన విద్యను అందించడం జరుగుతుందని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కొండలరావు అన్నారు. స్థానిక జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, ఏ టి డబ్ల్యూ ఓ బలిరెడ్డి జయనాగలక్ష్మి లతో కలిసి మండలంలోని బెన్నవరం పంచాయితీ కొలంబంద ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా ఏకరూప దుస్తులతో క్రమశిక్షణ కలిగి ఉండడాన్ని చూసి సంతోషం వ్యక్తం చేశారు. ముందుగా పాఠశాల విద్యార్థుల వర్క్ బుక్‌లను పరిశీలించిన వారు విద్యార్థులను పలు ప్రశ్నలు వేశారు. అదే క్రమంలో పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కూడా జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య విద్యార్థులతో కలసి భుజించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆ పాఠశాల ఉపాధ్యాయులు పనితీరును మెచ్చుకుని పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులను దుస్సాలువాలతో ఘణంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు స్థానిక మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్, చింతపల్లి ఆశ్రమ వసతి గృహ అధికారి వసుపులేటి వినాయక రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం

విశాలాంధ్ర - కూనవరం: గోదావరి వరదలు సృష్టించిన బీభత్సం నుంచి రహదారుల్ని గ్రామాల్ని శుభ్రపరిచే పనిలో కూనవరం పోలీసు యంత్రాంగం, పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు నిమగ్నమయ్యారు. కూనవరం భద్రాచలం ప్రధాన రహదారి పైన పేరుకుపోయిన ఒండ్రు మట్టి,బురదను తొలగించడంలో కూనవరం ఎస్సై బి.వెంకటేష్ పోలీస్ సిబ్బంది శ్రమించారు. పోచవరం పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ సౌజన్యంతో పోలిపాక పోచవరం మధ్య బురదమయంగా ఉన్న రోడ్డుపై బ్లేడ్ ట్రాక్టర్‌తో మట్టిని తొలగించి, వాటరింగ్ చేశారు. కూనవరం మేజర్ గ్రామపంచాయతీలోని రోడ్డుకు ఇరువైపులా వరదకు కొట్టుకు వచ్చిన చెత్త, వ్యర్థాలను కూనవరం సెక్రటరీ సురేష్ ఆధ్వర్యంలో తొలగించి బ్లీచింగ్ చేశారు. జేసిఎస్ కన్వీనర్ ఆవుల మరియదాసు, జెడ్పిటిసి గుజ్జ విజయ, ఎంపీపీ పాయం రంగమ్మ ఆధ్వర్యంలో అధికారులు కూరగాయలు పంపిణీ చేశారు.

7న చలో ఐటీడీఏను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - హుకుంపేట : ఆశా వర్కర్లు ఈనెల 7వ తేదీ సోమవారం తలపెట్టిన చలో ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం జయప్రదం చేయాలని సీఐటీయూ మండల నాయకులు, వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, సీఐటీయూ మండల కార్యదర్శి తమార్బ అప్పలకొండ పడాల్ కోరారు. మంగళవారం స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప్ప ఆరోగ్య కేంద్రంలలో ఆశవర్కర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆశా వర్కర్స్‌కు పని భారం పెరిగిందని, పనికి తగ్గ జీతం ఇవ్వటం లేదన్నారు. ఆన్‌లైన్ వర్క్ కోసం ఇచ్చిన సెల్ ఫోన్లు నాసిరకంగా ఉన్నాయని, 4 జీ నెట్ వర్క్ ఉన్న సెల్ ఫోన్‌లు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నేత సొంటేనీ హైమావతి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పుష్పలత, కొండమ్మ, పెద్దమ్మి, శాంతి, కేసమ్మ, భారతి, ముత్యాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కొమ్మూరు గ్రామాన్ని 41 కాంటూర్‌లో కలపాలి

విశాలాంధ్ర - చింతూరు: కుమ్మూరు గ్రామాన్ని 41 కాంటూరులో కలపాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను మంగళవారం కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో కుమ్మూరు ప్రజలు కుమ్మూరు ఉప సర్పంచ్ పాయం మారయ్య, కురుసం వెంకన్న బాబు, అనిగి చంద్రయ్య, బొగ్గ వెంకటయ్య, నరేష్, వెంకటేష్, తదితరులు గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వరద ముంపు ప్రాంతాలను సందర్శించిన పీఓ

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: వరద ముంపు ప్రాంతాలలో జ్వరాలు రాకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వివిధ వరద ముంపు గ్రామాలలో ప్రాజెక్ట్ అధికారి పర్యటించి పరిశీలించడం జరిగింది. ప్రాజెక్టు అధికారి వెంట తహసీల్దార్ శ్రీధర్. యం పి డి ఓ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు శంకుస్థాపనలపైనే ఆరాటం..అభివృద్ధిపై లేదు

టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ముఖ్యమంత్రి జగన్ రెడ్డి 2019లో అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తయినా అనేక పర్యాయాలు విశాఖ నగరానికి వచ్చి వెళ్లిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, ఈయన శంకుస్థాపన ముఖ్యమంత్రి తప్ప ప్రారంభోత్సవాలకు నోచుకోలేదని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప విశాఖలో ఒక్క అభివృద్ధి ప్రారంభోత్సవాలకు నోచుకోలేదని జగన్ రెడ్డి విశాఖ పట్నం వచ్చి వెళ్లడం తప్ప విశాఖ జిల్లాకు ఒరిగిందేమీ లేదని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, ముఖ్యమంత్రి జిల్లా మంత్రులు గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడుపై విరుచుకుపడ్డారు. విశాఖ మహా నగరంలో అతి విలువైన భవనాలు భూములను కుదువ పెట్టడం తద్వారా బ్యాంకుల నుండి అప్పులు తీసుకోవడంలో ఉన్న శ్రద్ధ సంపద సృష్టించడం చేతకాదని దానికి మంత్రులు వత్తాసు పలకడం సిగ్గుచేటని ఏహ్యమైన చర్యని నాగ జగదీష్ అన్నారు. విశాఖలో ఎప్పటినుంచో ఉన్న పంచ గ్రామాల సమస్యను జగన్ రెడ్డి అనేక పర్యాయాలు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి వాటిని తుంగలో తొక్కి సింహాచలం భూములు మాన్సాస్ ట్రస్ట్ భూములను దొంగలించడానికి కుటిల కుతంత్రాలు పండినప్పటికీ కోర్టులో అడ్డుకోవడంతో వీరి ప్రయత్నాలు ఆగిపోయాయని వైసీపీ ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి చేతకాదని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. ఐటీ పరిశ్రమలు విశాఖ వస్తే ప్రభుత్వం తరఫున ప్రోత్సహాలు ఇస్తామని బీరాలు పలికిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆ దశగా ఏ ప్రయత్నం నెరవేర్చలేదని దీనివల్ల ఐటి పరిశ్రమలు ఇతర ప్రాంతాలకు తరలిపోయేయని, నిరుద్యోగ యువతీ యువకుల ఆశలు నీరుగారి పోయాయని నాగ జగదీశ్ అవేదన వ్యక్తపరిచారు. ఈరోజు విశాఖపట్నంలో జగన్ రెడ్డి విశాఖ పోర్టు ట్రస్ట్ భూములను కేంద్రం రహేజా సంస్థకు చెందిన మాల్ కు కారు చౌకగా కట్టపడితే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అడ్డుకోకుండా శంకుస్థాపనకు రావడం అతను అవినీతికి అక్రమాలకు దర్పణం అవుతుందని నాగ జగదీష్ అన్నారు. గంగవరం పోర్టు రాష్ట్ర ప్రభుత్వం వాటాగా 32 వేల కోట్లు విలువైన వాటాను 646 కోట్లకు ఎందుకు అమ్మ వలస వచ్చిందో ముఖ్యమంత్రి ఈనాటికి ప్రకటన చేయలేదని, అలాగే 900 రోజులుగా స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కార్మికులు, ఉద్యోగులు, ప్రజానీకం,రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఐక్య కార్యాచరణగా పోరాడుతుంటే ఒక్కరోజు కూడా వైసిపి పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్లో నోరు ఎత్తలేని పరిస్థితిలో ఉన్నారని, ముఖ్యమంత్రి విశాఖపట్నం పర్యటనకు వచ్చిన స్టీల్ ప్లాంట్ వైపు కన్ను ఎత్తి చూపలేదని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుంటా కేంద్రంపై ఒత్తిడి తేవలేదని రాష్ట్రంలో ఎక్కడ వైసీపీ తరఫున ఉద్యమాలు గాని కేంద్రాన్ని ప్రశ్నించిన దాకాలు లేవని నాగ జగదీష్ మండిపడ్డారు .ఐటీ రంగం అభివృద్ధి ఒక్క సంవత్సరం లోపు పూర్తి చేస్తామని చెప్పిన జగన్ రెడ్డి వాటి కోసం కృషి చేయ లేదని రిషికొండలో ఐటి హిల్స్ పై ఇంకా అనేక సంస్థల కోసం స్థలం ఖాళీగానే ఉంచారని నడుస్తున్న ఐటీ సంస్థలకు ఇన్సెంటివ్ సమస్య కూడా ఈ ప్రభుత్వంలో పరిష్కారానికి నోచుకోకపోవడంతో కొత్త కంపెనీలు రావడంలేదని, మిలీనియం టవర్ ఖాళీ అయిపోయిందని, ఇక అనకాపల్లి జిల్లాలో అనేక సమస్యలు సాగునీటి, తాగునీటి, చక్కెర పరిశ్రమలు, బాబు జగ్జీవన్ రామ్ సృజల స్రవంతి, పోలవరం ఎడమ కాలవ వంటి ముఖ్య సమస్యలు జిల్లా మంత్రులకు ముఖ్యమంత్రికి పట్టవా? అని నాగ జగదీష్ ప్రశ్నించారు.

ఈ సమస్యలపై ముఖ్యమంత్రి ఏనాడూ అనకాపల్లి జిల్లాలో పర్యటించలేదని ఇది ముమ్మాటికి సిగ్గుచేటని నాగ జగదీష్ అన్నారు. ముఖ్యమంత్రి విశాఖపట్నం ఎన్నిసార్లు పర్యటన చేస్తే ప్రయోజనం ఏమిటి అని శంకుస్థాపన తప్ప అభివృద్ధికి నోచుకోలేని ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి మిగిలి పోతారని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. విలేకరుల సమావేశంలో కోట్ని రామకృష్ణ బోడి వెంకటరావు కుప్పిలి జగన్ దాడి పెంటారావు తదితరులు పాల్గొన్నారు.